batukammanews.com

TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

9 సెప్టెంబర్ 2026
బుధవారం

## ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్

### మెస్ నిర్వాహకుడి ద్వారా లంచం తీసుకుంటూ పట్టివేత

రిజిస్ట్రేషన్ జరిగిన డాక్యుమెంట్ లో లోపాలు లేకుండా అన్నీ సక్రమంగా ఉన్నాయని సర్టిపై చేయడానికి లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి చిక్కారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ

2 లో





2 లో

## ఆర్మూర్ నియోజకవర్గంలో ఎత్తిపోతల పనులను ప్రారంభించాలి

### ఇరిగేషన్ శాఖ మంత్రి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వినతి

ఆర్మూర్ , బతుకమ్మ : గుత్ప బ్యాలెన్సింగ్ ట్యాంక్ పై లిఫ్ట్ ఇరిగేషన్ మిగిలిన రూ.7 కోట్ల పనులను వెంటనే పూర్తి చేసి గుత్ప, మామిడి పల్లి, రామచంద్ర పల్లి,అంకాపూర్ మదన్ పల్లి,చిన్నాపూర్ ఒడెట్ పల్లి, అమ్రాద్, జక్రాన్ పల్లి అర్గుల్,లక్ష్మాపూర్,మునిపల్లి గ్రామాలలోని 2642 ఎకరాలకు నీరు అందించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు.




2 లో

## మధ్యవర్తిత్వంతో న్యాయవివాదాల పరిష్కారం

# ఆపరేటర్లను తొలగించరా? కొనసాగిస్తున్నారా?

> రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే గుడ్‌విల్ ఇవ్వాల్సిందే
>
> తహసిల్దార్ కార్యాలయంలో ఆగిన రిజిస్ట్రేషన్లు
>
> ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు

రుద్రూర్, బతుకమ్మ:ంవెన్యూ శాఖలో కొందరు అధికారులు బరితెగిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో కొంతమంది రైతులు భూముల విషయం పై పదిహేను రోజుల క్రితం రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆన్ లైన్ లో డబ్బులు చెల్లించినా కూడా రిజిస్ట్రేషన్ లు చేయడం లేదని, రిజిస్ట్రేషన్ కొరకు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా రెండు రోజుల క్రితం రైతులు రిజిస్ట్రే షన్ కొరకు తహసీల్దార్ కార్యాల యానికి వెళ్తే ధరణి ఆపరేటర్ లేరని, సెలవుల్లో ఉన్నారని చెబున్నారని, మరోసారి తహసీల్దార్ కార్యాల యానికి వెళ్తే ధరణి ఆపరేటర్ ను విధుల నుంచి తొలగించామని చెబుతున్నారని రైతు లు ఆరోపిస్తున్నారు. ఇలా రిజిస్ట్రేషన్ కోసం రైతులను ముప్పతిప్పలు పెడుతున్నారని రైతులు పేర్కొన్నారు. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ ల కొరకు ధరణి ఆపరేటర్ నుంచి పై స్థాయి అధికారి వరకు ఒక్కో స్థాయిలో వారు అడిగినంత ముట్టచె బుతేనే ఫైల్ కదులుతుందని, లేదంటే ఏదో ఒక కొర్రీలు పెట్టి పెండింగ్‌లోనే పెడుతు న్నారని రైతులు బాహాటంగానే ఆరోపిస్తు న్నారు. అయితే భూసమస్యలకు సంబంధించి రిపోర్టు ఇచ్చే పని మొదలుకొని భూముల రిజిస్ట్రేషన్ల వరకు అందినకాడికి దండుకుం టున్నట్లు రెవెన్యూ అధికారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుక్ చేసుకుంటే సంబంధిత రెవెన్యూ అధికారులకు డబ్బులు ముట్టజెప్పడం తప్పనిసరిగా మారింది !. రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే భూమిని కొన్న పట్టాదారును కొందరు డబ్బులు డిమాండ్ చేస్తుండగా.. మరికొందరు ధరణి ఆపరేటర్ల ద్వారా వసూళ్లకు పాల్ప డుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే గుడ్‌విల్ ముట్టజె ప్పాలంటూ రెవెన్యూ యంత్రాంగం నిబంధన పెట్టడం గమనార్హం. రెవెన్యూ కార్యాల యంలో రిజిస్ట్రేషన్ల కొరకు డబ్బులు వసూ ళ్లు చేస్తున్న వారిపై త్వరలో వేటు పడే అవకాశం ఉందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో ధరణి ఆపరేటర్లను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ధరణి ఆపరేటర్ ను తొలగించి జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ లు ఇచ్చారు.అయితే చాలా మట్టుకు కార్యాలయాల్లో ధరణి ఆపరేటర్లే ఇంకా కార్యాలయాల్లో పని చేస్తున్నారు.

2 లో





2 లో

## 12న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగపరచుకోవాలి

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య విజ్ఞప్తి

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం ఈ నెల 12న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పిలుపునిచ్చారు.

## ఓయూ నుంచి వనజకు డాక్టరేట్ పట్టా ప్రధానం




2 లో

కామారెడ్డి, బతుకమ్మ : తెలంగాణ సాంఘిక సం క్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల- కామా రెడ్డిలో జువాలజి విభాగాధిపతి అయిన డాక్టర్ కే. వనజ ఉస్మానియా విశ్వవిద్యాల యంలో జరి గిన 85వ స్నాతకోత్సవంలో పాల్గొ ని, డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఉస్మా నియా విశ్వవిద్యా లయంలో నిర్వహించిన 85వ స్నాతకోత్సవకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్, ముఖ్య అతిథిగా భారత్ బయో టెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ఎల్లా పాల్గొన్నారు.





## అశోక్ సాగర్‌లో తేలిన తల్లికూతుళ్ళ మృతదేహాలు

నిజామాబాద్ నగర శివారులోని అశోక్ సాగర్ లో తల్లికూతుళ్ళ మృతదేహాలు వెలుగుచూసిన సంఘటన మంగళవా రం జరిగింది. అశోక్ సాగర్ లో ఒక మహిళ, చిన్నారి డెడ్ బాడిలు నీటిలో తేలాయని ఎడపల్లి పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆరా తీయ గా చనిపోయిన ఇద్దరు నిజామాబాద్ నగరంలోని హస్మీకాలనీకి చెందిన ఇమ్రానీ బేగం(32), నేహా (4) లుగా గుర్తించారు. కాలనీ నుంచి పని ఉందని బయటకు వెళ్లి తల్లికూతుళ్ళు అశోక్ సాగర్ లో శవాలై తేలడంపై అందరూ షాక్ కు గురయ్యారు. ఈ విషయం సాయంత్రం నిజామాబాద్ నగరంలో కలకలం రేపింది. తల్లికూ తుళ్ళు ఆత్మహత్యకు పాల్పడ్డారా? లేక మరేమైనా జరిగిందా అనే అనుమా నాలు వ్యక్తమౌతున్నాయి. ఈ మేరకు ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి డెడ్ బాడిలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

–నిజామాబాద్ క్రైం, బతుకమ్మ

# ఆర్మూర్ నియోజకవర్గంలో ఎత్తిపోతల పనులను ప్రారంభించాలి

మంగళవారం సచివాలయంలోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సభాపతి గడ్డం ప్రసాద్ లను కలిసి నియోజకవర్గంలోని పెండింగ్ పనుల గురించి వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గం లోని నిజాంసాగర్ కాల్వల ఆధునికీకరణ పనుల కోసం మంజూరైన 22 కోట్ల రూపాయల పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. బినోల--కంఠం--చిక్లీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంను రూ. 80 కోట్లు అంచనా వ్యయంతో మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి 5550 ఎకరాల కొత్త ఆయకట్టును నీరు అందించాలని కోరారు. ఈ పథకం ద్వారా: బినోల గ్రామం బోధన్ నియోజకవర్గం 2000 ఎకరాలు, ఆర్మూర్ నియోజకవర్గంలోని కంఠం-చిక్లీ గ్రామాలకు 3550 ఎకరాలు నీరు అందుతాయని తెలిపారు.



**గుత్ప ఎత్తిపోతల నీటిని విడుదల చేయాలని అదనపు కలెక్టర్ కు కాంగ్రెస్ నాయకుల వినతి**

గుత్ప ఎత్తిపోతల పథకం కింద రైతులకు సాగునీరందించాలని నందిపేట్ కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ అదనపు కలెక్టర్ భుజంగరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదా వెంకటేష్, నందిపేట్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గాదరి గోపి, ఐలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుధర్శన్ రాజు, బిక్షపతితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించి, గుప్త ఎత్తిపోతల పథకం నీటిని వెంటనే విడుదల చేయాలని అధికారులను కోరారు.

# ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్

మంగళవారం నారాయణపేట్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ లాబిశెట్టి వెంకటస్వామి స్థానిక భోజనం మెస్ నిర్వాహకుడు కమ్మరి నగేష్ ద్వారా రూ. 40 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తన పరిధిలోని జరిగిన రిజిస్ట్రార్ డాక్యుమెంట్ క్లియరెన్స్ కోసం సబ్ రిజిస్ట్రార్ బాధితుడి నుంచి రూ. 90 వేల లంచం డిమాండ్ చేశారు. మొదటి విడతలో సబ్ రిజిస్ట్రార్ వెంకటస్వామిని, హోటల్ నిర్వాహకుడు నగేష్ ద్వారా గత నెల 18న రూ. 50 వేల లంచాన్ని స్వీకరించాడు. మిగిలిన రూ. 40 వేల కోసం ఒత్తిడి తేవడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా ఇద్దరు పట్టుబడ్డారు. సబ్ రిజిస్ట్రార్ ను, ప్రైవేట్ వ్యక్తిని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చినట్లు అధికారులు తెలిపారు.



**ముషీరాబాద్ లో లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్**

క్వాలిటి కంట్రోల్ సర్టిఫికెట్ ఇవ్వడానికి లంచం తీసుకుంటూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏసీబీకి చిక్కారు. మంగళవారం ముషీరాబాద్ డివిజన్ క్వాలిటి కంట్రోల్ విభాగం లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్న సాయిరాం కాంట్రాక్టర్ కు 2 సీ సిర్టిఫికెట్ ఇవ్వడానికి 10 వెల లంచం తీసుకుంటుశీడగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి డిఈఈ సాయిరాం ను అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ కోర్ట్ లో హాజరు పరిచినట్టు సిటీ రేంజ్ 1 ఏసీబీ అధికారులు తెలిపారు

# ఆపరేటర్లను తొలగించరా? కొనసాగిస్తున్నారా?

గత కొన్ని సంవత్సరాలుగా వారిచేతనే అన్నీ చక్కబెడుతున్న రెవెన్యూ అధికారులు ఇప్పటికీ కూడా వారిని కొనసాగిస్తున్నారనే వాదనలు లేకపోలేదు. రుద్రూర్ తహసీల్దార్ కార్యాలయంలోని ధరణి ఆపరేటర్ జూనియర్ అసిస్టెంట్ విధులను నిర్వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

**జూనియర్ అసిస్టెంట్లకు లాగిన్ ఇచ్చాం : తహసీల్దార్**

రిజిస్ట్రేషన్ల విషయంపై తహసిల్దార్ తారాబాయి కి ఫోన్ లో వివరణ కోరగా ధరణి ఆపరేటర్లను తొలగించామని వారి స్థానంలో జూనియర్ అసిస్టెంట్ కు లాగిన్ ఇచ్చామన్నారు. భూభారతిలో ఉన్న సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్లు ఆగిపోయిన విషయం వాస్తవమే. సాంకేతిక సమస్యలను అధిగమించి త్వరలోనే రిజిస్ట్రేషన్లు చేస్తామని అన్నారు.

# మధ్యవర్తిత్వంతో న్యాయవివాదాల పరిష్కారం

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ ప్రజల మధ్య నెలకొన్న సివిల్, క్రిమినల్ వివాదాలను మధ్యవర్తిత్వం విధానం ద్వారా పరిష్కరించుకునే అనావాయితీ అనాధిగా ఉన్నదని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జీవిఎన్ భారత లక్ష్మీ తెలిపారు. దేశంకోసం మధ్యవర్తిత్వం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రూపొందించిన గోడ ప్రతులను జిల్లాజడ్జి భారత లక్ష్మి న్యాయసేవ సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ముద్దసాని నీలిమ తో కలిసి జిల్లాకోర్టు సముదాయంలోని తన చాంబర్లో ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. కాలం చాలా విలువైనదని కాలానికి అనుగుణంగా న్యాయ వివాదాలను మధ్యవర్తిత్వం అనే పద్ధతిలో పరిష్కరించుకోవడం ఉత్తమమని ఆమె అన్నారు. కక్షిదారులు తమ కేసుల పరిష్కారం కోసం తిరిగే, తెలిసిన వాళ్ళతో మాట్లాడే, కలిసి తిరిగే కాలంలో ఖర్చు అయ్యే పైకం ఎంతో ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. డబ్బులు వృధా చేసుకుని ఏళ్లతరబడి కాలాన్ని కరిగించుకుంటె వచ్చే ప్రయోజనం ఎంతో మననం చేసుకుని మధ్యవర్తిత్వం వైపు మల్లాల్సిన తరుణం ఆసన్నమైందని ఆమె అన్నారు. స్థిర ఆస్థులైన, ఆర్థిక వ్యవహారాలు వివాదాలుగా మారి వ్యక్తుల మధ్య దీర్ఘకాలం కొనసాగడం మానవ సంబంధాలరీత్యా సముచితం కాదనని గౌరవనీయ భారత సుప్రీంకోర్టు బావించి మధ్యవర్తిత్వం మంచిదనే భావనకు వచ్చి ఆ దిశగా కొన్ని న్యాయ సంబంధిత కేసులను పరిష్కరింప చేస్తు మానవ సంబంధాలను సంరక్షిస్తున్నదని జిల్లాజడ్జి వివరించారు. న్యాయార్థుల మధ్య మధ్యవర్తిత్వం నిర్వహించే క్రమంలో వారి మధ్య జరిగే చర్చలకు తగిన గోప్యతను న్యాయస్థానం పాటిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇరు పక్షాల మధ్య వారివారి ప్రయోజనాల సాధికారతకే పెద్దపీఠ వేస్తు మధ్యవర్తిత్వ కేంద్రం తన విధులు నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. మధ్యవర్తిత్వ కేంద్రం లో పరిష్కరించుకునే న్యాయ వివాదాలకు కోర్టు తీర్పులతో సమానమని ఆమె తెలిపారు. న్యాయార్థుల భవిష్యత్ బాగుకోసమే మధ్యవర్తిత్వ కేంద్రం సభ్యుల పని విధానం అని ఆమె అన్నారు. పాండవులకు, కౌరవులకు మధ్య తలెత్తిన రాజ్యపాలన వ్యవహారంలో శ్రీకృష్ణుడు మధ్యవర్తిత్వం నెరిపిన విషయాన్ని తెలుపుతూ నాటి నుండి నేటి వరకు మధ్యవర్తిర్తిత్వానికి ఎనలేని విలువ ఉన్నదని ఆమె ఎరుకజేస్తూ న్యాయ వివాదాలలో ఉన్న ప్రతి ఒక్కరు మధ్యవర్తిత్వం బాట పట్టాలని జిల్లాజడ్జి భారత లక్ష్మి కోరారు.

# ఓయూ నుంచి వనజకు డాక్టరేట్ పట్టా ప్రధానం

వారి చేతుల మీదుగా డాక్టర్ కే. వనజ గౌరవ డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. విద్య, పరిశోధనా రంగంలో డాక్టర్ కే. వనజ చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల--కామారెడ్డి ప్రిన్సిపాల్ సి. శోభారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర బృందం డాక్టర్ కే. వనజను అభినందించి, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# 12న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగపరచుకోవాలి

ఈ సందర్భంగా చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ వివాదం వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని న్యాయ స్థానాల్లో పెండింగ్లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కాబట్టి , పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు లో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగభూషణం

మద్నూర్ , బతుకమ్మ :తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగభూషణం ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. జగన్మోహన్ రావు ముదిరాజ్ అధికారికంగా నియామక పత్రాన్ని జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, ముదిరాజ్ సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా నాగభూషణం ముదిరాజ్కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమాలు, సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, సమాజ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమా ల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగభూషణం ముదిరాజ్ కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ముదిరాజ్ సమాజంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, సంఘం నాయకులు, కార్యకర్తలు, సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించేం దుకు కృషి చేయాలని సంఘం నాయకత్వం సూచించింది. ఈ సందర్భంగా నాగభూషణం ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రావు ముదిరాజ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని, సంఘం ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ముదిరాజ్ సమాజంలోని అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే యువతను సంఘ కార్యక్రమాల్లో మరింత భాగస్వాములను చేయడం, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేం దుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సంఘం దృష్టికి తీసుకువెళ్లి



వాటి పరిష్కారానికి నాయకత్వం తో కలిసి పనిచేస్తానన్నారు. నాగభూషణం ముదిరాజ్కు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి దక్కడంపై ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నియామకాన్ని స్వాగతిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల ను సమర్థవంతంగా నిర్వహించి తెలంగాణ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి, ముదిరాజ్ సమాజ సంక్షేమానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

# ఎస్ఐఆర్ పోలింగ్ స్టేషన్ల పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్

## ఓటర్లకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.

## మున్సిపల్ చైర్పర్సన్ కాసుల విజయ బాలరాజ్.



బాన్సువాడ బాన్సువాడ : ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ పురపాలక సంఘ పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను మున్సిపల్ చైర్పర్సన్ కాసుల విజయ బాలరాజ్ తో కలిసి మున్సిపల్ కమీషనర్ గోవు గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, ర్యాంప్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వాతావరణం కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల పరిశీలన, సవరణలు, అభ్యంతరాల నమోదు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, అర్హులైన ప్రతి ఓటరు తమ హక్కును సక్రమంగా వినియోగించుకునేలా అవసరమైన సహకారం అందించాలని చైర్పర్సన్ కాసులవార్ విజయ బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బూత్ స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తునాం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్ పల్లి మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశం సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు అసెంబ్లీ స్పీకర్ పట్ల వ్యవహరించిన తీరును జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ ఎస్ నాయకులు నల్ల టీ షర్ట్ ధరించి వాటి పైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మహిళ పోలీసుల ముందు టీ షర్ట్స్ విప్పి అసభ్యకరంగా ప్రవర్తించారని, నిన్నటి ఘటన తెలంగాణ కి చీకటి రోజన్నారు.కెసిఆర్ ఏ ఒక్క రోజు కుడా అసెంబ్లీకి రాలేదని,ఆయన మీద దాదాపు 22కోట్ల వరకు ప్రజాధనం వృధా చేసారని దీనికి బీ ఆర్ ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ ఫలాలు అందిస్తుంటే విమర్శలు చేస్తున్నారని, ప్రతి పక్ష నాయకులు విమర్శలు మాని ప్రభుత్వానికి సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు,



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి

రైతు భరోసా, రైతు రుణ మాఫీ, జిల్లాకు 4ఇంట గ్రేటెడ్ స్కూల్స్, ఇంజనిరింగ్ కాలేజీ, అగ్రికల్చర్ కాలేజీ తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. ఇప్పటికయినా బీ ఆర్ ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని ఎమ్మెల్సీ తాత మధుపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాలరాజ్, గాదారి గోపి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ప్రధాన కార్యదర్శి బున్నే రవి, జిల్లా కార్యదర్శి గణేష్, సర్పంచ్ శ్రీను, నర్సయ్య, గంగారెడ్డి, మధు, అశోక్, శ్రీనివాస్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే రాజీనామా చేయాలి

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలి
### కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ ఎస్ ఎమ్మెల్సీతాతా మధు వెంటనే రాజీనామా చేయాలని కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ జిల్లా కాంగ్రెస్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ?తాతా మధు ఉద్దేశ్య పూర్వకంగా చేసిన చేసిన అనుచిత వ్యాఖ్యల వెనుక మాజీ సీఎం కేసీఆర్?ప్రోద్బలం ఉందని, కేసీఆర్ ను, ఎమ్మెల్సీ తాత మధును వెంటనే ఎస్సీ, ఎస్టీ?అట్రాసిటీ చట్టం?ప్రకారం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుల ప్రోత్సాహంతో, ?ప్రోద్బలంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ?తాతా మధు అసెంబ్లీ స్పీకర్ దళిత నేత గౌరవ గడ్డం ప్రసాద్ కుమార్ ని,వాళ్ళ దివంగత అమ్మను బూతులు తిడుతూ దుర్భాషలాడడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆధిపత్య కుల అహంకారంతో అసెంబ్లీ దళిత స్పీకర్ ను బహిరంగంగా అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ?తాతా మధును వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నామన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ?పదవి నుండి




శాశ్వతంగా అనర్హుడిగా ప్రకటించాలని తెలిపారు. ఎర్రవెల్లి ఫాం హౌస్ లో జరిగిన బీఆర్ఎస్ ఎల్ ఎపీ?సమావేశం లో ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను రెచ్చగొట్టి అసెంబ్లీ కి పంపి ఎమ్మెల్సీ తాతా మధుతో స్పీకర్ ను బూతులు తిట్టించిన మాజీ సీఎం కేసీఆర్ పై కూడా ఎస్సీ, ఎస్టీఅట్రాసిటీ కేసు నమోదుచేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని బొబ్బిలి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, ఈఆర్ వో కో ఆర్డినేటర్ అబ్దుల్ వహీద్,టౌన్ డిసిసి ఉపాధ్యక్షులు సలీం, కార్పొరేటర్ ప్రవీణ్ గౌడ్, ఎర్రం గంగాధర్,?కో ఆప్షన్ మెంబర్ బొబ్బిలి మురళీ,?సకినాల శివ ప్రసాద్, జిల్లెల రమేష్, అమరాజు, సాయి బసవ, వహీద్, అపర్ణ, ఆకుల శ్రీశైలం, మల్లేష్ యాదవ్, బండారు రమేష్, మహమ్మద్ సముద్దీన్, సయ్యద్ అర్షద్, షేక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

### మెడికవర్ ఆసుపత్రిలో మెదడు,
# నరాల వ్యాధులకు మెరుగైన వైద్యం

### న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాదిత్య,
### న్యూరో ఫిజిషియన్ డా. మొహసీన్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : మెదడు, నరాల సంబంధిత వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ ప్రత్యేక న్యూరో సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అనుభవజ్ఞులైన న్యూరో వైద్య నిపుణుల న్యూరో సర్జన్ డా. శ్రీకృష్ణాదిత్య, న్యూరో ఫిజిషియన్ డా. మొహసీన్ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో రోగులకు సమగ్ర వైద్య సేవలు అందుతున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదడు, వెన్నుపాము, నరాల సంబంధిత వివిధ సమస్యలకు ఆధునిక వైద్య విధానాలతో చికిత్స అందిస్తున్నారు. బ్రెయిన్ స్ట్రోక్, మెదడులో రక్తస్రావం, బ్రెయిన్ ట్యూమర్స్, అన్యూరిజమ్స్, మూర్ఛ, తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, చేతులు లేదా కాళ్లలో బలహీనత, నరాల నొప్పులు, వెన్నుపాము సంబంధిత సమస్యలు తదితర వ్యాధులకు అవసరమైన నిర్ధారణ, వైద్య చికిత్స , శస్త్రచికిత్స సేవలు అందుబాటులో తమ ఆసుపత్రిలో ఉన్నాయని వైద్యులు తెలిపారు. స్ట్రోక్ వచ్చిన సమయంలో ముఖం ఒక వైపుకు వంగడం, ఒక చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం లేదా అర్థం కాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని వైద్యులు సూచించారు. సకాలంలో చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయం, శాశ్వత వైకల్యం ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్‌లో న్యూరో సంబంధిత అత్యవసర పరిస్థితులకు అవసరమైన ఆధునిక వైద్య సదుపాయాలు, డయాగ్నస్టిక్ సేవలు, క్రిటికల్ కేర్ మరియు నిపుణుల వైద్య బృందం అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. నిజామాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు న్యూరో సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్‌లోనే నిపుణుల న్యూరో వైద్య సేవలను పొందవచ్చని ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు.

# విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన

ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కసాబ్ గల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ నేత్రదాన పక్షోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం విద్యార్థులకు నేత్రదానం (కార్నియా) గురించి విద్యార్థులకు ఆప్తాల్మిక్ అధికారి లక్ష్మీ నరసయ్య విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులు భోజనంలో గుడ్డు, పాలు, క్యారెట్, ఆకుకూరలు తప్పక తీసుకోవాలని అలాగే విద్యార్థులు ఆటలు ఆడినప్పుడు కన్నుకు ఎటువంటి దెబ్బలు తగలకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఫోన్ వాడకం తగ్గించాలని, ఎక్కువగా ఆరు బయట ఆటలే ఆడుకోవాలని అన్నారు. కంటిని చల్లని నీటితో శుభ్రపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి కార్నియా దానం చేస్తే ఇద్దరు అందులకు చూపు వస్తుందని ఆయన విద్యార్థులకు సూచించారు. మనిషి చనిపోయిన నాలుగు గంటల లోపు కార్నియా దానం చేస్తే ( నల్ల గుడ్డు ) అది ఇతరులకు ఉపయోగపడుతుందని, ఈ విషయాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కూడా అందరికీ అవగాహన వచ్చే విధంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. దానం చేసేవారు ఎవరైనా ఉంటే మనం వీరికి తెలియజేస్తే వారి యొక్క టీం వచ్చి చనిపోయిన వారి కార్నియాను సేకరించి హై బ్యాంకు తరలిస్తుందని లక్ష్మీ నరసయ్య సూచించారు. అలాగే కసాబ్ గల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మన బంధువులకు కానీ మనకు తెలిసిన వారికి గాని ఈ విషయం తెలియజేసి సమాజానికి ఉపయోగపడే రకంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, దుబ్బ సిబ్బంది గంగా నర్సు, శ్రీధర్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏమైనా వివరాలు కావలసినవారు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కార్యాలయం నిజామాబాద్. లక్ష్మీనరసయ్య 9440868824 ను సంప్రదించాలన్నారు.



### నగరంలో ధర్నా చౌక్‌లో
# బీఆర్ఎస్ మహిళా నేతల ధర్నా



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నిలయమైన అసెంబ్లీ ఆవరణలో మహిళా ప్రజాప్రతినిధులపై దాడి జరగడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.మహిళా ఎమ్మెల్యేలపై దాడికి బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మహిళా ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించాలి -- ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతుకిరణ్, మాజీ కార్పొరేటర్లు విశాలిని రెడ్డి, సిర్ప సువర్ణ, మంజుల యాదవ్,చింతకాయల అలేఖ్య,గంగ ,సంధ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారం డీజేలకు అనుమతి ఇవ్వాలి

### శాంతి కమిటీ సమావేశంలో సీపీని కోరిన
### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి



ఇందూర్, బతుకమ్మ: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నిబంధనల ప్రకారం డీజేలకు అనుమతి ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో వినాయక చవితి పురస్కరించుకుని శాంతి కమిటీ సమావేశంలో దినేష్ కులాచారి మాట్లాడుతూ హిందువులు కేవలం వినాయక చవితి, శ్రీరామనవమి, హనుమాన్ జన్మోత్సవం, దేవీ నవరాత్రులు, ఛత్రపతి శివాజీ జయంతి వంటి ఐదు ప్రధాన పర్వదినాల్లో మాత్రమే సౌండ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తారన్నారు. 30-08-2000 నాటి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిర్దేశించిన పరిమితులకు లోబడి సౌండ్ సిస్టమ్‌కు అనుమతులు మంజూరు చేయాలి తప్ప, ఉత్సవాలను అడ్డుకోకూడదన్నారు. అలాగే సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల జీవో ప్రకారం గణేష్ ఆగమనం,నిమజ్జన ఊరేగింపులకు పూర్తిస్థాయిలో అనుమతులు ఇవ్వాలని కోరారు. దీనిపై సీపీ స్పందిస్తూ గణేష్ ఆగమనం, నిమజ్జనం కార్యక్రమాల్లో రెండు స్పీకర్లతో కూడిన సౌండ్ సిస్టమ్ ను నిబంధనల ప్రకారం వినియోగించుకోవడానికి అనుమతి ఇస్తామని తెలిపారన్నారు.

# నిజామాబాద్ డిఈఈ గా ముక్తార్

ఇందూర్, బతుకమ్మ: నిజామాబాద్ కు డిఈఈ గా ఎండి ముక్తార్ ను నియమించారు. ఇక్కడ ఉన్న డిఈ కి రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఎస్ఈ గా పదోన్నతి రావడంతో సోమవారం సాయంత్రం వెళ్లిపోయారు. బోధన్ డివిజన్ లో ఉన్న డిఈఈని నిజామాబాద్ కు బదిలీ చేస్తూ, బోధన్ అదనపు బాధ్యతలు అప్పగించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి







### శాంతి కమిటీ సమావేశంలో సీపీ, అదనపు కలెక్టర్
### అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు
### డీ.జే లపై నిషేధం అమలు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. వినాయక చతుర్థి ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ జాతర సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు,మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో,భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా కృషి చేస్తామని అన్నారు. సీ.పీ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావులు మాట్లాడుతూ?ఉత్సవాల నిర్వహణకు అధికార యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని,రోడ్ల మరమ్మతులు,శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని,జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి,ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా??ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. 8 అడుగుల కంటే తక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలను మాత్రమే బాసర గోదావరిలో నిమజ్జనానికి అనుమతిస్తామని,అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను ఉమ్మెడ వద్ద నిమజ్జనం చేయాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు,వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. మండపాల వద్ద భక్తి పాటలు,భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. ఇతరులను కించపరిచేలా అసభ్యకరంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలను ప్రతిష్టించేలా యువతను ప్రోత్సహిస్తూ పర్యావరణ హితానికి పాటుపడాలని హితవు పలికారు. ప్లాస్టిక్ వినియోగాన్ని కూడా విడనాడితే పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు,వదంతులను నమ్మకూడదని,ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని,?ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలు,?ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. సామాజిక మాధ్యమాల పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని??ప్రశాంతతకు భంగం కలిగిస్తూ,అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని,వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని,ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. కాగా?వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని,?గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్,లైటింగ్ వ్యవస్థ,అత్యవసర వైద్యం,?అంబులెన్స్,?తాగునీరు,?బారికేడింగ్,?ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ భుజంగరావు ఆదేశించారు. గణేష్ ఉత్సవాలు,జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని అవగాహన కల్పిస్తూ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, ఏసీపీలు ప్రకాష్,వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్, మస్తాన్ అలీ, వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కారేగాం తండా సర్పంచ్ డాక్టర్ రమావత్ లాల్‌సింగ్‌కు పీహెచ్‌డీ డాక్టరేట్



హైదరాబాద్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా చందూర్ మండలం కారేగాం తండా గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందిస్తూనే ఉన్నత విద్యను కొనసాగించి పీహెచ్‌డీ సాధించిన డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ విభాగంలో “సమకాలీన హిందీ ఉపన్యాస్ మే సాంప్రదాయిక్ సంఘర్ష” అనే అంశంపై పరిశోధన పూర్తి చేసిన ఆయనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన 85వ స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కాన్వొకేషన్ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, భారతీయ బయోటెక్నాలజీ చైర్మన్ డా.కృష్ణ మిలా, విసి మొగలయ్య చేతుల మీదుగా డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ డాక్టరేట్‌ను స్వీకరించారు. ఒకవైపు గ్రామ సర్పంచ్‌గా ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూనే, మరోవైపు ఉన్నత విద్యను కొనసాగించి పీహెచ్‌డీ సాధించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సర్పంచ్ బాధ్యతలను నిర్వహిస్తూ ఉన్నత విద్యలోనూ రాణించి డాక్టరేట్ సాధించడం ద్వారా డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ యువతకు స్ఫూర్తిగా నిలిచారని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యా రంగంతో పాటు ప్రజాసేవలోనూ మరింతగా కృషి చేస్తానని తెలిపారు. డాక్టర్ రమావత్ లాల్‌సింగ్ సాధించిన ఈ ఘనత కారేగాం తండా ప్రజలకు గర్వకారణంగా నిలిచిందని గ్రామస్థులు, శ్రేయోభిలాషులు పేర్కొంటూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జనసేన అసెంబ్లీ ముట్టడి



హైదరాబాద్, బతుకమ్మ : 6 గ్యారెంటీల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా 22-ఏ భూముల సమస్యపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన జనసేన నాయకులు, మహిళలను పోలీసులు అరెస్టు చేసి మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 22 - ఏ భూముల సమస్యతో వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచివేయడం సరికాదని జనసేన నాయకులు అన్నారు. ప్రజల హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన పోరాటం --- అరెస్టులతో ఆగదన్నారు. ఈ ముట్టడిలో జనసేన నాయకులు మీసాల శ్రీనివాస్ రావు, శ్రీధర్ శర్మ, ప్రేమ్ గాంధీ, , హైందవి రెడ్డి, రాంబాబు1 పైడిపల్లి, శోభనబాబు, గంగం అజయ్ కుమార్, ముజఫర్ అలీ, పద్మజ, వెంకటలక్ష్మి, భవ్య, రేఖ, సందీప్, వెంకటేష్, విజయ్ కుమార్ తదితర జనసేన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## స్కూల్‌లో నీటి కష్టాలు..
# స్పందించిన 3వ వార్డు కౌన్సిలర్ హకీమ్

### కొయ్యగుట్ట స్కూల్‌కు మున్సిపల్ వాటర్ ట్యాంకర్..
### నీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం.



బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కొయ్యగుట్ట సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో నెలకొన్న పలు సమస్యలను పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి వార్డు కౌన్సిలర్ హకీమ్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్ హకీమ్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్‌తో కలిసి పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో ప్రధానంగా నెలకొన్న నీటి సమస్యను పరిశీలించి, మున్సిపల్ వాటర్ ట్యాంకర్ ద్వారా తక్షణమే నీటిని సరఫరా చేయించారు.దీంతో విద్యార్థులు, సిబ్బందికి కొంత ఊరట లభించింది.అయితే పాఠశాలలో శాశ్వతంగా నీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కొత్త బోర్‌వెల్ మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్ హకీమ్ తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కొత్త బోర్‌వెల్ మంజూరు చేయించి నీటి ఎద్దడి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ప్రిన్సిపాల్‌కు హామీ ఇచ్చారు.పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని కౌన్సిలర్ హకీమ్ పేర్కొన్నారు.

బతుకమ్మ
9 సెప్టెంబర్ 2026 బుధవారం

# ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులా?

## మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల చర్యను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకున్న పోలీసుల తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం

బాన్సువాడ బతుకమ్మ : నలుపు రంగు దుస్తులు ధరించి నిన్న అసెంబ్లీ, శాసన మండలికి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రశ్నించేందుకు ఎమ్మెల్యేలు నల్లదుస్తులు ధరించి అసెంబ్లీ, శాసన మండలికి వెళ్తుంటే వారిని అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆరోపించారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు అరెస్టులు, దాడులకు పాల్పడటం కాంగ్రెస్ ప్రభుత్వ దిగజారుడు పాలనకు నిదర్శనమని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 420 హామీలు, 13 డిక్లరేషన్లు ప్రకటించి ప్రజలకు హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో విఫలమైందని ఆరోపించారు. రైతు భరోసా, కౌలు రైతులకు రైతు భరోసా, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యాభరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులకు పెన్షన్ల వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేపడితే వాటిని అడ్డుకోవడం, ప్రజా సమస్యలపై



పోరాడుతున్న నాయకులపై కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం సరికాదని మండిపడ్డారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు మోరల్ శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, రమేష్ యాదవ్, ఎర్రవట్టి సాయిబాబా, మోచి గణేష్, కౌన్సిలర్లు, బాడీ శ్రీను, అక్బర్, అతిఫ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఏర్గట్ల లో భగ్గుమన్నదళిత సంఘాలు,కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

## కేసీఆర్,ఎమ్మెల్సీ మధుల దిష్టిబొమ్మల దహనం





ఏర్గట్ల, బతుకమ్మ : మండలంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో దళితుడైన స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత సంఘాల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ మధును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించడంతో పాటు ఆయనపై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పరిధిలోని గ్రామ దళిత సంఘాల సభ్యులు పాల్గొని ఏర్గట్ల లో కాంగ్రెస్ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్ దళిత సంఘాల సభ్యులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ మధు, దిష్టిబొమ్మను అంబేద్కర్ ముందు రోడ్డుపై దహనం చేసి నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ మధు వ్యాఖ్యలు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎమ్మెల్సీ మధు కు వ్యతిరేకంగా, ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించి పోలీస్ కేస్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. దళితుడు స్పీకర్ గా ఉండటం వల్లనే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ విద్వేషంతో అసెంబ్లీ కి రాక ఫామ్ హౌజ్ లో పండుకొని జీత బత్యాలు తీసుకుంటూ ప్రతిపక్ష నాయకుడి హోదా పొందుతున్నారని విమర్శించారు. కెసిఆర్ అసెంబ్లీ కి రానందున,స్పీకర్ ను అవమాన పర్చిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖర్,అడేశీ గంగా ప్రసాద్, కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరుపల్లి లింగారెడ్డి,కొట్టాల శ్రీనివాస్,టమాటాల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం జీవన్ రెడ్డి,గుమ్మి ర్యాల సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు,దళిత సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వెళ్లకుండ ఏర్గట్ల మండల ఆశా వర్కర్ల,అంగన్వాడీల అరెస్ట్

## ఏర్గట్ల మండల అంగన్వాడీ టీచర్ల అధ్యక్షురాలు చంద్రకళ

ఏర్గట్ల, బతుకమ్మ : మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లను, అంగన్వాడీ,కార్యకర్తలను ఏర్గట్ల పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్న ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఏర్గట్ల అంగన్వాడి టీచర్ల మండల అధ్యక్షురాలు చంద్రకళ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఆశా వర్కర్లు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు ఈ చర్యలకు పాల్పడ్డారని అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే,ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న పలు డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఏర్గట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగన్వాడి టీచర్ల,ఆశా వర్కర్ల ఇళ్లకు మంగళవారం తెల్లవారు సమయంలో పోలీసులు చేరుకున్నారు. అనంతరం పలువురు ఆశా వర్కర్లను,అంగన్వాడీ టీచర్లను కార్యకర్తలను ముందస్తుగా అదుపులోకి తీసుకుని దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. తమను తెల్లవారుజామునే ఇండ్ల వద్దకు పోలీసులు చేరుకుని ఆశా వర్కర్లను, అంగన్వాడీ కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం పై సంబంధిత ఆశావర్కర్లు,వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడం సరికాదని వారు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఆశా వర్కర్ల ధర్నా కార్యక్రమం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే పోలీసులు ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ఏర్గట్ల




మండలం పరిధిలో ఆశా వర్కర్లలో ఉద్రిక్తత నెలకొంది. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి,వారి డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఏర్గట్ల మండల అంగన్వాడీ టీచర్ల అధ్యక్షురాలు చంద్రకళ డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో అంగన్వాడి టీచర్ అనురాధ ,సంతోష ,అమృత, భాగ్య, సుజాత, ప్రేమలత ఉన్నారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

# హెచ్ పీవీ వ్యాక్సిన్ పై అవగాహన



ఇందూర్, బతుకమ్మ : అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ పీవీ వ్యాక్సిన్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షులు అంజి యాదవ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల సురేష్ ఆధర్వంలో జనసేన నిజామాబాద్ జిల్లా నాయకులు గుండా సంతోష్ హెచ్ పీ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఎల్లమ్మగుట్ట ఎల్లమ్మగుట్ట లోని ఆక్స్ఫర్డ్ స్కూల్ లో హెచ్ పీవీ వ్యాక్సిన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు పాల్గొని వ్యాక్సిన్ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రమణ, న్యూ ప్రియదర్శని స్కూల్ ప్రిన్సిపల్ పుష్పలత, ప్రకాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా, నగర కమిటీ సభ్యులు నవీన్,దీపక్, మహేష్,గోపీ, బబ్లు,కార్తీక్,సుమంత్, విగ్నేష్, లక్ష్మణ్, శ్రీను, విజయ్, అభిమానులు పాల్గొన్నారు.

## 23 వ రోజుకు చేరిన

# టీపీ జేఏసీ నిరసనలు

## భోజన విరామం లో ఆందోళన




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి / వై ఐ ఎస్ యూ లో విలీనం చేయవద్దని టీపీజేఏసీ నిజామాబాద్ జిల్లా శాఖ నిరసనలు 23వ రోజుకు చేరాయి. మంగళవారం నగరం లోని కంటేశ్వర్ లోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ లో లంచ్ అవర్ ధర్నా కొనసాగించింది. ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ వ్యవస్థ గత 70 ఏళ్లుగా అత్యంత నిరుపేద, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందిస్తూ, 95% ప్రవేశాలతో విజయవంతంగా నడుస్తున్నవని అన్నారు. పాలిటెక్నిక్ పేదల విద్యా వ్యవస్థ కావున దీనిని మార్చరాదు, వేరే దానిలో విలీనం చేయవద్దని అన్నారు. పాలిటెక్నిక్ లను శక్తి లో విలీనం చేయవద్దని కమిటీ త్వరగా సమావేశమై సానుకూల నివేదిక ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి అని డిమాండ్ చేసారు.

## యెండల సువర్చలకు ఓయూ నుండి

# డాక్టరేట్ ప్రధానం




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సీ)గా విధులు నిర్వహిస్తున్న యెశీడల సువర్చలప్రదీప్ కు మంగళవారం ఓయూ 85వ స్నాతకోత్సవంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ డాక్టరేట్ ప్రధానం చేసారు. సువర్చల "ఎడ్యుకేషన్ అమాంగ్ రూరల్ డిసడ్వాంటేజ్ క్లాస్ గర్ల్స్ ఏ స్టడీ ఆన్ స్కూల్ అడ్జస్ట్మెంట్ అండ్ ఎకనామిక్ పెర్ఫార్మన్స్" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగ ప్రొఫెసర్ టి.విజయ్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన 85 వ కాన్వకేషన్ ఉత్సవానికి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సువర్చల మాట్లాడుతూ తన కుటుంబం అందించిన సహకారంతో ఈ డిగ్రీ పూర్తి చేశానని ఆమె తెలిపారు. సువర్చలను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆమెను అభినందించారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ, ఆరోగ్య పరీక్షలు.




బాన్సువాడ బతుకమ్మ : ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాన్సువాడ భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ, ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ డా. గంగాధర్ దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను వివరించారు. ఫిజియోథెరపీ ద్వారా దివ్యాంగ పిల్లలకు కలిగే ప్రయోజనాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సంద ర్భంగా డా.గంగాధర్‌ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీకాంత్, ఎంఆర్‌సీ సిబ్బంది భాను, నాగార్జున, ప్రత్యేక ఉపాధ్యాయులు వెంకట పద్మ, వసంత్‌కుమార్, అనిల్, సాయి చరణ్, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ప్రవీణ్ శర్మ



ఏర్గట్ల, బతుకమ్మ : ఏర్గట్ల మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయుడి గా పనిచేస్తున్న ప్రవీణ్ శర్మకి లయన్స్ ఇంటర్నేషనల్ వారి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పుర స్కారం అందుకున్నారు. తెలుగు భాషలో విశిష్టమైన సేవలు చేసినం దుకుగాను, విద్యార్థులలో సృజనాత్మకత శక్తిని బయటకు తీసి వారిచేత అనేక ప్రక్రియలలో పుస్తకాలను ఆవిష్కరించినందుకు గాను ఈ పుర స్కారాన్ని అందుకున్నట్లు ఏర్గట్ల పాఠశాల ఉపాధ్యాయుడు ప్రవీణ్ శర్మ తెలియజేశారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరి గిన ప్రత్యేక కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఈ పురస్కారాన్ని ప్రవీ ణ్ శర్మకు అందజేశారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కా రం అందుకున్న ప్రవీణ్ శర్మను ఏర్గట్ల పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు కృష్ణాచారి ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి అభినందించారు.

## దొంచంద,తాళ్ల రాంపూర్,గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఏర్గట్ల, బతుకమ్మ : ఏర్గట్ల మండలంలోని దొంచంద,తాళ్ల రాంపూర్ గ్రామ పంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్గట్ల మండల రెవెన్యూ అధికారి జె మల్లయ్య ప్రారంభించారు. ఇట్టి సంద ర్భంలో మండల తాసిల్దార్ జె మల్లయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికీ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయడం జరుగు తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా గ్రామాల్లోనీ అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎ స్ కింద అందుతున్న సేవలు మరింత సులభతరం కానున్నాయని అధిక ారులు తెలిపారు. కార్డుల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం దొంచంద గ్రామ సర్పంచ్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి,తాళ్ల రాంపూర్ ఇంచార్జ్ సర్పంచ్ చాట్ల జనార్ధన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెం గంగ ప్రసాద్,ఏర్గట్ల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవా రెడ్డి,పంచాయితీ కార్యదర్శి పి ప్రశాంత్,దొశీచంద ఉప సర్పంచ్ ఆశీరెడ్డి హన్మంత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గణేష్,కమ్మరపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది రేవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న సీపీ





నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎంపల్లి ప్రమోద్ కుమార్ పోలీస్ శాఖకు అందించిన సేవలను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణను కొనియాడారు. పోలీస్ శాఖ కోసం సేవలందించిన ప్రతి పోలీసు సిబ్బంది సేవలను శాఖ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని తెలిపారు. అనంతరం ఎంపల్లి ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ యాదవ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి , మల్లేశం, టౌన్ సిఐ శ్రీనివాసరాజ్, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రపాటి శ్రీను, పోలీస్ అధికారులు , సిబ్బంది , ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులు , బంధువులు పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు.

# ఫిజియోథెరపీ సేవలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకం




వరల్డ్ ఫిజియోథెరపీ డే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సాయిచైతన్య



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫిజియోథెరపీకి ఎంతో ప్రాధాన్యత ఉందని పోలీస్ కమీషనర్ సీపీ సాయిచైతన్య అన్నారు. నిజామాబాదు జిల్లా ఫిజియోథెరపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో వరల్డ్ ఫిజియోథెరపీ డే వేడుకలకు సీపీ సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అనంతరం వరల్ ఫిజియోథెరపీ డే ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఫిజియోథెరపీ రంగంలో నిపుణులు అందిస్తున్న సేవలను అభినందించారు.

## అక్రమ అరెస్టులు సరికాదు

సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు




ఇందల్వాయి, బతుకమ్మ : సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని అక్రమ అరెస్టులు చేయడం సరికాదని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఇందల్వాయి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తీసుకోవడానికి ఇచ్చిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాలొనకుండా జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో అక్రమంగా అర్ధరాత్రి నుంచి మహిళలని కూడా చూడకుండా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ఖండించారు. అనంతరం ఆయా డిచ్పల్లి మరియు ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో ఉన్న ఆశా వర్కర్లను పరామర్శించి విడుదల చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు నెలకు 18000 రూపాయల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి 33 నెలలవుతుందని అధికారుల్లోకి వచ్చి ఇంతవరకు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం పై దృష్టి పెట్టకపోవడంతో గత్యంతరం లేక చలో హైదరాబాద్ పిలుపునివ్వడం జరిగిందని శాంతియుతంగా హైదరాబాద్ వెళ్లి తమ సమస్యలు చెప్పుకోటానికి సిద్ధపడ్డ ఆశా వర్కర్లను పోలీస్ స్టేషన్లో నిర్బంధించి గొంతు నొక్కాలని చూడటం ఏ విధంగా ప్రజాపాలన అవుతుందని ఆయన ప్రశ్నించారు, అక్రమ అరెస్టులను నిర్బంధాన్ని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు స్వప్న ,గంగుబాయి, పద్మ , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ బ్రెయిన్ యోగతో మెదడుకు పదను

అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందే జీవన్ రావు

హైదరాబాద్, బతుకమ్మ :ప్రతి నిత్యం విధిగా సూపర్ బ్రెయిన్ (గుంజిళ్ళు) యోగ చెయ్యడం ద్వారా మెదడు పదను అవుతుందని అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందే జీవన్ రావు అన్నారు. మంగళవారం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా, కీసర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో " సూపర్ బ్రెయిన్ యోగా" అంశంపై ఆయన వర్క్ షాప్ కార్యశాల నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన మెదడు చురుకుదనం పెరిగి, జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని పరిశోధనల ద్వారా తేలిందని,ఆ పరిశోధనా వివరాలను విద్యార్థులకు వివరించారు. సూపర్ బ్రెయిన్ యోగా ప్రతినిత్యం చేయడం వలన విద్యార్థులలో జ్ఞాపక శక్తి, అభ్యసనం, సృజనాత్మకత, జ్ఞానం, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, సమస్యా పరిష్కారం, వ్యాధి నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది, సమస్యలు, ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు . ఉదయం సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన రోజంతా పదునైన మనసుతో రోజువారీ కార్యక్రమములలో చురుకుగా పాల్గొనవచ్చునని తెలిపినారు. అనంతరం విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు. ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ విద్యార్థులు సూపర్ బ్రెయిన్ యోగా ను ప్రతి రోజు ఆచరిస్తూ మేధో సంపత్తిని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించినారు. విద్యార్థుల సందేహాలకు అందే జీవన్ రావు సమాధానాలతో నివృత్తి చేశారు.



# ప్రారంభ దశలో గుర్తిస్తేనే క్యాన్సర్ వ్యాధిని అరికట్టవచ్చు

### క్యాన్సర్‌పై లయన్స్ క్లబ్
### ఫ్రీ క్యాన్సర్ మెగా హెల్త్ క్యాంపు
### 200 మందికి ఫ్రీ స్క్రీనింగ్






భీమ్ గల్, బతుకమ్మ :రోజు రోజుకు పెరిగిపోతున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టాలంటే వ్యాధి ప్రారంభ దశలో గుర్తించాలని వైద్యులు సూచించారు. క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిని ముందస్తు దశలోనే గుర్తించాలనే లక్ష్యంతో భీమ్ గల్--వేముగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాన్సర్ హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరానికి మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఈ మెగా క్యాంప్ లో 200 మందికి పైగా ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణుల బృందం ప్రజలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితిపై సూచనలు అందించింది. క్యాన్సర్‌పై భయపడకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. ముఖ్యంగా మహిళలు, పురుషులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు క్యాంపు నిర్వహించడంపై స్థానికులు లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.క్యాంపు విజయవంతానికి సహకరించిన వైద్య బృందం, ఆరోగ్య సిబ్బంది, అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు, నిర్వాహకులు, శిబిరానికి హాజరైన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.లయన్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలకు స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది .ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్,డా. అలేఖా --రేడియాలజిస్ట్‌డా. ప్రశాంత్ డీఎంఓ,డా. మన్విత డీఎంఓ,డా. జ్యోతి డీఎంఓ, ఎం.ఎస్. బి. సాయి బిందు రెడ్డి, పీహెచ్‌ఎం ఆర్ సి జ్ఞన సాగర్ రెడ్డి, రివిజన్ కోఆర్డినేటర్ సుధీర్ బాబు, రాజన్న, జీవన్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పురేందర్, ప్రోగ్రాం చైర్మన్ పురసూబద్రి, కార్యదర్శి చైతన్య, ఉపాధ్యక్షులు హన్మండ్లు, ప్రసాద్ రావు, సభ్యులు గోవర్ధన్, గాండ్ల సాగర్, బర్ల గంగా సాగర్ లింబాద్రి, భూక్య, రమేష్ దని, పడాల అఖిల, అరుణ్, వెంకటేష్, ర్యాడ శ్రీనివాస్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ కు స్పోర్ట్స్ డ్రెస్సెస్ డిస్ట్రబ్యూషన్




వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని పచ్చల నడుకుడ హై స్కూల్ స్టూడెంట్స్ కు స్పోర్ట్ డ్రస్సులను ధాత రణవీర్ డొనేట్ చేశారు. అట్టి స్పోర్ట్స్ డ్రెస్ లను స్టూడెంట్స్ కు మంగళవారం డిస్ట్రిబుట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ ఘుపతి కి హై స్కూల్ హెడ్ మాస్టర్ రమేష్ కుమార్ స్టూడెంట్స్ కు స్పోర్ట్స్ డ్రెస్ లేవని తెల్పడంతో ఈ విషయాన్ని తన సోదరుడు రనవీర్ కు తెలిపినట్లు చెప్పారు. దాంతో స్పందించి స్టూడెంట్స్ కు తన వంతుగా రూ.25 వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్ లను అందజేయడం జరిగిందని తెలిపారు . అనంతరం గెజిటెడ్ హెడ్ మాస్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 9, 10, 11 తేదీలలో పడగల్ హై స్కూల్ లో జరుగనున్న 70వ ఎస్ జి ఎఫ్ అంతర్ పాఠశాల క్రీడాల పాల్గొనే విద్యార్థులకు అవసరానికి డ్రెస్ లు అందించడం అభినందనీయమన్నారు. క్రీడా దుస్తులు పాఠశాలలకు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారాలు ఇస్తున్నారని వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా ప్రతి ఒక్కరు సహకారం అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు... ఈ కార్యక్రమంలో దాత రణవీర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు టక్కరి గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,సొసైటీ డైరెక్టర్ ఘట్టవతల నరసయ్య, మాజీ సర్పంచ్ ఏనుగు గంగారెడ్డి,ఉపాధ్యాయ బృందం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్



భీమ్ గల్, బతుకమ్మ : మహిళా సంఘాల్లోని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ అన్నారు. భీమ్ గల్ మండల కేంద్రంలోని ఐకెపి సర్ఫ్ కార్యాలయంలో మంగళవారం నూతనంగా ఎన్నికైన వివో అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళా సంఘాల ద్వారా పేద ప్రజలకు అందే విధంగా వివోలు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి బ్యాంకు లింకేజీ, శ్రీనిధి లోన్లు ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లోన్ అందజేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే విధంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రమీల, ఏపీఓ నరసయ్య, సీసీలు శ్రీనివాస్,నరేష్,గంగాధర్,రఘు మండల సమాఖ్య నాయకులు సత్తెమ్మ, జలజ తదితరులు పాల్గొన్నారు.


## ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు

### బీబీ నగర్‌లో ఎయిమ్స్ ను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్, బతుకమ్మ : కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. భువనగిరి జిల్లా బీబీ నగర్లో గల ఎయిమ్స్ ( ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు. మొత్తం 750 బెడ్ లతో నిర్మిస్తున్న ఎయిమ్స్ లో ప్రస్తుతం 260 అందుబాటులో ఉన్నాయన్నారు. మరో ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రధానంగా కేవలం పది రూపాయల ఫీజుతో ఏడాదిపాటు ఓపీ పొందవచ్చన్నారు. అలాగే ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అయితే ఒకరోజుకు బెడ్ ఛార్జీ కేవలం రూ.35 తీసుకుంటారన్నారు. కావున పేద మధ్య తరగతి కుటుంబాల వారు వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం 25 ప్రధాన విభాగాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. దీర్ఘ కాలిక వ్యాధులు, అత్యవసర వైద్యం కావలసిన వారు ఎయిమ్స్ లో చికిత్స పొందాలన్నారు. అవసరమైన వారు తమను సంప్రదిస్తే రిఫర్ చేస్తామని తెలిపారు.

## బరువు తగ్గాలనుకునేవారికి ఉపయోగకరమైన వ్యాయామాలు ఇవే.. ఏం చేయాలంటే..?




బరువు తగ్గాలనుకునే చాలామంది కార్డియో వ్యాయామాలపైనే ఎక్కువగా ఆధారపడుతుంటారు. వ్యాయామం చేస్తే చెమటలు పట్టాలి, శ్వాస వేగంగా తీసుకోవాలి, అప్పుడే కొవ్వు కరుగుతుందని చాలామంది భావిస్తారు. నిజానికి కార్డియో ద్వారా శరీరం కేలరీలను ఖర్చు చేస్తుంది. ఆహారం ద్వారా తీసుకునే కేలరీలను నియంత్రించడంతోపాటు వ్యాయామం చేస్తే బరువు తగ్గే ప్రక్రియకు సహాయపడుతుంది. అయితే అన్ని రకాల కార్డియో వ్యాయామాలు శరీరంపై ఒకే విధమైన ప్రభావాన్ని చూపించవు. వ్యాయామం తీవ్రత, కీళ్లపై పడే ఒత్తిడి, శరీరానికి అవసరమయ్యే రికవరీ సమయం, కొవ్వు తగ్గడంలో దాని ప్రభావం వంటి అంశాల్లో వీటి మధ్య తేడాలు ఉంటాయి. ప్రతి ఒక్కరికీ అత్యంత కఠినమైన వ్యాయామమే ఉత్తమమైనది కాదు. ఎక్కువ కాలం కొనసాగించగలిగే, శరీరంపై అధిక ఒత్తిడి కలిగించని వ్యాయామం బరువు తగ్గే ప్రయాణంలో మరింత ఉపయోగకరంగా ఉంటుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు.